సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 5 జనవరి 2024 : పేజీలు 10

# కిరాతకం

- పెళ్లి బృందంపై దాడి
- అమ్మాయిని కారుతో గుద్ది చంపిన దుండగీలు
- తీవ్రంగా గాయపడిన ఐదుగురు
- మరొకరి పరిస్థితి విషమం






చేగుంట :మేజర్ న్యూస్: పెళ్లి జరిగిందన్న ఆనందాన్ని ఆవిరి చేస్తూ పెళ్లి బృాఎందంపై కారుతో విచక్షణా రహితంగా దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని రెడ్డిపల్లి వడ్డెర కాలనీలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని రెడ్డిపల్లి వడ్డెర కాలనీకి చెందిన ఉప్పు వెంకటి తన కుమార్తె సువర్ణ వివాహాన్ని గురువారం మిగతా 2లో

## క్రికెట్ టోర్నమెంట్‌ను
# ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్: హైదరాబాద్‌లో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్న క్రీడాకారులుగా ఉన్నవారు ఈ రోజున సహచర ఉద్యోగి యెట్టెం సదానంద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని రాష్ట్ర రవాణా ,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం టి.ఎన్.జి.ఓ. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు ఎంతో శ్రద్ధతో పనిచేయాలని,పని తర్వాత బయట మానవ సంబంధాలు అత్యంత ప్రేమమయంగా ఉండాలని, పనిచేసేటప్పుడు చాలా బాధ్యతగా, మిగతా 2లో

## ప్రతి కాలనీ వాళ్లు సీసీ కెమెరాలు
# ఏర్పాటు చేసుకోవాలి



### ఎమ్మెల్యే గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ (ఎమ్మెల్యే సిడిపి ఫండ్స్ ) కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పది హేను లక్షల రూపాయల అంచనా వ్యయం తో ఏర్పాటు చేసిన 104 సీసీ కెమెరాలను ఎస్సై సత్యం, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆస్బె స్టాస్ కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయం అని అన్నారు. కాలనీలో అవసరమైతే అదనపు కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి నా వంతు ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు. దూర దృష్టి తో బస్తీలలో కూడా భద్రత, ప్రజల రక్షణ ధ్యేయంగా సీసీ కెమెరా లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సీసీ కెమెరా ల ఏర్పాటు కు చొరవ తీసుకోవడం చాల గొప్ప విషయం అని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై కాలనీ వాసులకు మిగతా 2లో

## విద్యార్థులకు విలువలతో కూడిన
# విద్యను అందించాలి

### మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి, వారికీ విద్యతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యత కనబరిచేవిధంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి శాశ్వత్ స్కూల్ మిగతా 2లో

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి

**మొదటి పేజీ తరువాయి :**యాజమాన్యం సభ్యులకు సూచించారు. గురువారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు చిట్లా దివాకర్, సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీలతో పాటు శాశ్వత్ స్కూల్ యాజమాన్యం సభ్యులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈనెల 6న వారి స్కూల్ వార్షికోత్సవ వేడుకలో ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను

# ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**మొదటి పేజీ తరువాయి :**కఠినంగా ఉండాలని ప్రభుత్వంకూడా అందరికి సహకార ధోరణిలో ఉంటుందని,బాధ్యతలు విస్మరిస్తే ప్రభుత్వం తప్పని సరిగ్గా కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కలెక్టర్ల సమావేశంలో సి.ఎం. రేవంత్‌రెడ్డి స్పష్టంగా చెప్పారని,మీరు,మేము కలిస్తేనే ప్రభుత్వం కాబట్టి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతగా సామాన్య ప్రజలకు చెందిన అంశాలల్లో ఏక్కడ ఇబ్బంది పెట్టకుండా ఉండాలన్నారు. అధికారులను ప్రజా సమస్యలకు వార ధులుగా ఉపయోగించుకుని భవిష్యత్తులో ఆనేక కార్యక్రమాలు చేసేది ఉందని,అందుకు అందరు సహకరి ంచాలని ఆయన కోరారు. టి.ఎన్.జి.ఓ. సంస్థ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంస్థ అని,ఈ సంస్థ గౌరవంను మరింత పెంచి,రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. అనంతరం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ సుమారు 20 స్పోర్ట్స్ విభాగాల్లో 40శాలక అధికారులు పాల్గొనటం ఆనవాయితీ గత తొమ్మిది సంవత్సరాల నుంచి నిర్వహించడం చాలా సంతోషకరమని,దీనిని ఇలాగే కొనసాగిం చాలన్నారను. స్పోర్ట్స్ ద్వారా మానసిక ఉల్లాసం, మన ఆరోగ్యంకూడ ఎంతో బాగుంటుందని, తద్వారా రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి హైదరాబాద్ జిల్లాను రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలిచి, స్పోర్ట్స్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లను జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి సుధాకర్,టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్ హుస్సేనీ,జిల్లా కార్యదర్శి,కార్యవర్గం ప్రతినిధులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీ వాళ్లు సీసీ కెమెరాలు

# ఏర్పాటు చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :**విస్తృత ప్రచారం తో అవగాహన కలిపిస్తున్నారని తెలిపారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని, సీసీ కెమెరాల వలన కేస్ ల పరిష్కారం సులువు అవుతుంది అని అన్నారు. అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు కృాషి గా ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా 1 కోటి రూపాయలు కేటాయించడం జరిగింది అని అన్నారు. మహిళల, ప్రజల రక్షణకు, దొంగతనాలు అరికట్టడానికి సి.సి.కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు. 24 గంటల పాటు నిరంతరం పనిచేసే నిఘా నేత్రలను ప్రతి కాలనీ, బస్తీలో ఏర్పాటు చేసుకోవాలి అని తెలిపారు. కాలనీ లో ప్లాస్టిక్ నిషేధించాలని, బెస్ట్ కాలనీ అవార్డ్ వచ్చేలా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఆస్బె స్టాస్ కాలనీ లో కూకట్ పల్లి డివిజన్ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పన కు కృాషి చేస్తానని అన్నారు. ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కాలనీ సంక్షేమం అభివృాద్దే ముఖ్య ఉద్దేశ్యం తో ముందుకువెళ్తామని ఎమ్మెల్యే తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఆస్బె స్టాస్ కాలనీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అబుల్, ఖయ్యూమ్, కృాఎష్ణ, రఫీక్, హరిప్రసాద్, భగత్ సింగ్, సదాశివుడు , పోశెట్టి గౌడ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అమలు : డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీలను అర్హులందరికీ అమలుపరిచేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సూచించారు. గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 2వ వార్డు ప్రగతి నగర్ లో పంచతత్వ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చిట్ల దివాకర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరఖాస్తుదారులు అర్హులైన ప్రతీ ఒక్క సంక్షేమ పథకానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులదేనన్నారు.



## ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎల్లవేళలా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు సాయశక్తుల కృాషి చేస్తు, ప్రజల ఆదిరాభిమానాన్ని చూరగొంటున్నారని, అయినా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరువుకోవాలని, మునుముందు మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఆకాంక్షించారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపెట్ లోని 24 వార్డులో కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అమర్, మాజీ వార్డు సభ్యులు బాలకృా ఎష్ణ, నరసింహ, 24, 25 వార్డు ప్రెసిడెంట్లు రమేష్, లక్ష్మణ్, నాయకులు కొటేశ్, ప్రశాంత్, నందు, కుమార్, శ్రీను, గోపాల్, రమేష్, మరియు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# కిరాతకం



**మొదటి పేజీ తరువాయి :**

ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళ పెళ్లికూ తురు సువర్ణను అత్తారింటికి సాగనంపి, తిరిగి వస్తున్న క్రమంలో అదే కాలనీకి చెందిన ఉప్పు నరేందర్ కారుతో పెళ్లి బృాఎందం పై దాడి చేశారు. ఒక్కసారిగా పెళ్లి బృాఎందంపై కారుతో ముందుకు వెనక్కు తీసుకుంటూ ప్రమాదం చేయడంతో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఉప్పు వెంకటి, ఉప్పు నరేందర్ మధ్య భూమికి సంబంధించిన పాత తగాదా ఉన్న నేపథ్యంలో పెళ్లి బృాఎందంపై దాడి చేయడం జరిగిందని తెలిసింది. కారు దాడిలో కాలనీకి చెందిన ఉప్పు రమ్య, ఉప్పు దుర్గయ్య, సంపంగి యాదగిరి, ఉప్పు సుజాత, బబ్బు లకు గాయాల య్యాయి. ఉప్పు రమ్య 18 ఆస్పత్రికి తరలిస్తుండగా మృాఎతి, ఉప్పు దుర్గయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దాడి జరుగుతున్న సమయంలో బైక్ పై వెళ్తున్న భీమ్రావుపల్లి చెందిన కావు యాదగిరి బైకు సైతం ధ్వంసం అయింది. చేగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి గాయపడ్డ వారిని చికిత్స కోసం తరలించారు. చర్యలు తీసుకుంటాం అన్న రామాయంపేట సిఐ లక్ష్మీ బాబు



తజిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వుట్టినరోజుని వురస్కరించుకొని దుండిగల్ మునిసిపాలిటీ చర్చ్ గాగిల్లాపూర్ సీనియర్ నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గురువారం దుండిగల్ మునిసిపాలిటీ చర్చ్ గాగిల్లాపూర్ సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి, సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవ జ్యోతినికేతన్ అనాథ ఆశ్రమంలో కేకే కట్ చేశారు. పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ నాయక్, నాయకులు రవి నాయక్, సతీష్, లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకూ అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షింతలు

## - జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి





హయత్ నగర్ మేజర్ న్యూస్:మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని మధురా నగర్, కాస్మోపాలిటన్ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, చండీశ్వరీ కాలనీల్లో అయోధ్య శ్రీ రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ వారు అందిస్తున్న గడపగడపకూ శ్రీరామజన్మభూమి యొక్క అక్షింతల అందజేత కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య శ్రీ రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ వారు పవిత్రమైన అక్షింతల అందజేత కార్యక్రమం ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రణాళిక చేపట్టారన్నారు. అందులో భాగంగా ప్రతి రోజు కొన్ని ప్రాంతాల కాలనీలు, బస్తీలను ఎంచుకొని అక్షింతల వితరణ చేస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా ఈ అక్షింతలు రాని వారు ఉంటే మన్సూరాబాద్ కార్పొరేటర్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, కాలనీ వాసులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ పార్లమెంట్ టిక్కెట్టును కె.ఎల్.ఆర్.కు కేటాయిస్తే ఘన విజయం సాధించడం తథ్యం-పాల్వాయి శ్రీనివాస్ నాయీ



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ఃరాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ళ పార్లమెంట్ సీటు టిక్కెట్టును సీనియర్ కాంగ్రెస్ నాయకులు కి చ్చెన్నగారి లక్ష్మారెడ్డికి కేటాయిస్తే,చేవెళ్ళలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్‌నాయీ జోస్యం పలికారు. గురువారం గుడిమల్కాపూర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్వాయి శ్రీనివాస్ నాయీ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలకుపైగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విభిన్న సామాజీక సేవా కార్యక్రమాలు చేపట్టి,అన్ని వర్గాల ప్రజల ఆదరణను చూరగొన్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. చేవెళ్ళ పార్లమెంట్ సీటును కైవసం చేసుకునే సత్తా కె.ఎల్.ఆర్.లో ఉందని, కాంగ్రెస్ పార్టీ ఆధీష్టానం ఆయనపట్ల పూర్తి నమ్మకంఉంచి,ఆయనకు టిక్కెట్టును కేటాయిస్తే,ఆయన తన సత్తాను చాటిచెబుతారని ఆయన చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ళ పార్లమెంట్ సీటును కె.ఎల్.ఆర్.కు కేటాయిస్తే,తప్పకుండా తానుసైతం ఆయనకు మద్ధతుగా పార్లమెంట్‌లోని నియోజకవర్గాల్లో తన వంతు శక్తి వంచన లేకుండా ఆయన గెలుపుకు కృషి చేస్తానన్నారు. చేవెళ్ళ పార్లమెంట్ సీటుకు ఈసారి గట్టీ పోటీ ఉందని, ఈ పోటీని తట్టుకుని,ఎన్నికల్లో విజయం సాధించే సత్తా ఆయనలో ఉందని, కాంగ్రెస్ పార్టీ ఆధీష్టానం చేవెళ్ళ పార్లమెంట్ సీటు కేటాయించే విషయంలో కె.ఎల్.ఆర్. పేరును పరిగణలోకి తీసుకుంటే ఎంతో బాగుంటుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## టి.ఎస్.ఎస్సీ స్టడీ సర్కిల్ సివిల్ సర్వీస్ ఇంటర్వ్యూ అభ్యర్థులను అభినందించిన జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఈనెల రెండవ తేదినుంచి ప్రారంభం అవుతున్న సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూలకు హాజరు కానున్న అభ్యర్థులతో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖాముఖిగా మాట్లాడారు. బుధవారం బంజారహిల్స్‌లోని టి.ఎస్. ఏస్సీ స్టడీ సర్కిల్‌లో సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూకు హాజరు కానున్న అభ్యర్థులతో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇంటర్వ్యూలో చాలా ధైర్యంగా ఒక అధికారిలాగా సమాధానం ఇవ్వాలని,భయపడకుండా,ఉండాలని తప్పుడు సమాధానాలు ఇవ్వకూడదని ఆయన చెప్పారు. స్వతహాగా మీరే ప్రాక్టిస్ చేసుకోవాలని,ఇంటర్వ్యూకు హాజరయ్యే వారిలో నూన్యతభావం ఉండకూడదన్నారు. ఇంటర్వ్యూంలో బ్యాలెన్స్ సమాధానాలు చెప్పాలని,మొదటగా మీరు ఇచ్చిన డీటెయిల్ దరఖాస్తులోని ప్రతి విషయంఖ సమగ్రంగా పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు ఇంటర్వ్యూ జరిగే సమయంలో అధికారి లక్షణాలు ప్రదర్శించాలని,ఈ రెండు,మూడు నెలలు ఇంటర్వ్యూ గురించే ఆలోచించాలని,కలెక్టర్ అభ్యర్థులతో తన అనుభవాలను పంచుకుంటూ సమకాలీన సమస్యలపై వారు అడిగిన ప్రశ్నలకు తగిన సమాధానమించ్చి, వారిని ప్రొత్సహించారు. సరియైన సాధన చేయాలని సాధనతోనే సాధించగలమని,ఏకాగ్రత,క్రమశిక్షణ,సమయ పాలన చాలా ముఖ్యమని,ఏలాంటి పరిస్థితులునైనా ఏదుర్కొని సాధిస్తామనే నమ్మకం మీ మీద ఉండాలన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి,వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం అభ్యర్థులందరు జిల్లా కలెక్టరుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి,మిమ్మల్ని కలవడం చాలా సంతోషకరమన్నారు.

## ప్రజాపాలనలో వీరన్నగుట్ట వాసుల దరఖాస్తులు



హయత్ నగర్ మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు దరఖాస్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కు అధికారులు షిర్డీ సాయి నగర్ కాలనీ, వీరన్న గుట్ట గురువారం అవకాశం కల్పించారు. దీంతో కాలనీ వాసులు హయత్ నగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న స్త్రీ శక్తి భవనం వద్ద దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారి స్వప్న, ఏఈఈ, ఇంచార్జ్ రాకేష్, షిర్డీ సాయి నగర్, వీరన్నగుట్ట కాలనీ అధ్యక్షుడు డాక్టర్ కే.నరసింహ యాదవ్, ప్రధాన కార్య దర్శి శాగంటి కోటయ్య ముదిరాజ్, వీరన్న గుట్ట గౌడ సంక్షేమ సంఘ అధ్యక్షుడు వులుసు రవి గౌడ్, దేవేందర్, నరేష్, అశోక్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంకు విశేష స్పందన



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃభవాని కాలనీలోగల శ్రీషిర్డి సాయిబాబా దేవాలయంలో గురువారం అన్నదాన కార్యక్రమం శ్రీనివాస్‌రావు కుటుంబం తరపున ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గణేష్ జోషి భక్తులనుద్దేశించి మాట్లాడుతూ అన్ని దానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పదని,ప్రతి ఒక్కరు అన్నదానం చేయడంవల్ల ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి,కృష్ణా యాదవ్, కాశీ విశ్వనాథ్, కామాక్షి,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్న యువకులు-ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హాజ్రీ



సిటీబ్యూరో ,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు కార్వాన్ యువకులు స్వచ్ఛంధంగా ముందుకువచ్చి,కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు రావడం ఎంతో అభినందనీయమని కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జ్ ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హాజ్రీ అన్నారు. తాళ్ళగడ్డలోని తన కార్యాలయంలో కార్వాన్ భాంజావాడికి చెందిన పలువురు యువకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారి మెడలో ఆయన ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ కండువావేసి,పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌చారి,అనిల్,రాహుల్,కిశోర్,రాకేష్, సాయి, సందీప్,బాలకృష్ణ, నరేష్, శ్రీనివాస్,దుర్గా ప్రసాద్, నవాజ్,ఆదర్ష్ మౌర్య తదితరులు పాల్గొన్నారు.

## అబిడ్స్ ఇన్స్‌పెక్టర్ నరసింహారాజుకు అభినందనల వెల్లువ

▶▶ చట్టం ఎవరికి చుట్టం కాదన్న ఇన్స్‌పెక్టర్ ▶▶ పేదవాడు, పైసలు ఉన్నవాడు ... ఇద్దరూ తమకు సమానమే.

▶▶ న్యాయాన్ని బతికించడమే పోలీస్ ప్రథమ కర్తవ్యం ▶▶ ప్రజలు చూపిస్తున్న అభిమానంతో .. మా బాధ్యత మరింత పెరిగింది.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నూతన సంవత్సరం వేళ, అబిడ్స్ గ్రాండ్ హోటల్లో జరిగిన ఘర్షణలో న్యా యాన్ని గెలిపించిన అబిడ్స్ ఇన్స్పెక్టర్ టి. నరసింహారాజు, సెక్టార్ ఎస్సై మహేందరల ను బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపా ధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాష్ తన అనుచరులతో కలిసి స్టేషన్లో సన్మానించారు. గురువారం అబిడ్స్ పోలీస్ స్టేషన్లో గన్ ఫౌండ్రీ , గోషామహల్ బస్తీల నుంచి ఓం ప్రకాష్ ఆధ్వ ర్యంలో తరలివచ్చిన ప్రజలు పోలీస్ అధికారుల పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ తీర్పు కండ్లు నెత్తికెక్కిన వ్యాపారులకు చెంప పెట్టుల నిలిచిందని అన్నారు. రాజకీయ ఒత్తిడిలకు తలవంచకుండా హోటల్ ఓనర్ ను అతని ప్రోద్భలంతో దాడి చేసిన వెయిటర్స్ ని 14 రోజుల రిమాండ్ కు పంపి పోలీస్ పవర్ చూపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి ప్రలోభాలకు, ఒత్తిడిలకు లొంగకుండా బాధితులకు న్యాయం చేస్తే ప్రజ లంతా పోలీసులను గౌరవిస్తారు అనేందుకు ఈ సంఘటన మంచి ఉదాహరణ అని ఓం ప్రకాష్ అన్నారు. సమాజంలో అండలేని పేదలు న్యాయం కోసం స్టేషన్ గడప తొక్కలంటేనే భయపడుతున్న ప్రస్తుత తరుణంలో, అబిడ్స్ ఇన్స్పెక్టర్ గ్రాండ్ హోటల్ మెడలు వంచి పోలీస్ స్టేషన్ ను ప్రజల స్టేషన్‌గా మార్చినందుకు సంతోషంగా ఉందని చెప్పారు. గ్రాండ్ హోటల్ యాజమాన్యం రాజకీయ నాయకుల అం డతో ప్రభుత్వ నిబంధనలను అధిక్రమిస్తూ ఇన్నాళ్లుగా తమ దందాలు కొనసాగిస్తూ వస్తుందని పలువురు అన్నారు. తమ దందాను ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ, ఈ ప్రాంత వాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ వస్తుందని చెప్పారు. ఇన్స్పెక్టర్ నరసింహారాజు చొరవతో కష్టమర్లకు కన్నీటిని తెప్పించిన హోటల్ యాజమాన్యం ఊసలు లెక్క బెడుతుందని అన్నారు. ఈ సంఘటనలో 24 గంటల లోపే పోలీస్ అధికారులు వ్యవహరించిన తీరు ప్రజల మనసులను గెలు చుకున్నదని ఈ సందర్భంగా పలువురు నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE , CITY CIVIL COURT AT: CHATTA BAZAR, HYDERABAD**
O.S.No. 6165 OF 2023
Between:
1. Smt. Kolluri Rajeswari, W/o. Late Kolluri Nageshwara Rao, Age: 61 years, Occ: Housewife H.No. 8-4-372/487, Rajnagar, Borabanda, Hyderabad-500018
2. Gopal Rao Kolluri, S/o. Late Kolluri Nageshwar Rao, Age: 43 years, Occ: Private Service, H.No. 8-4-372/487, Rajnagar, Borabanda, Hyderabad-500018
3. Lavanya Kolluri, D/o. Late Kolluri Nageshwar Rao,Age: 42 years, Occ: Private Service, H.No. 8-4-372/487, Rajnagar, Borabanda, Hyderabad-500018 ... Plaintiff
And
1. The Tehasildar, KPHB, Phase -II, Housing Board, Opp: JNTU, Behind Rythu Bazar, Ameerpet-500085.
2. All Concerned. ... Defendants.
To
The Thasildar, KPHB, Hyderabad.
All Concerned.
Sir/s
Please take notice that my client Smt. Kolluri Rajeshwari, W/o. Late. Kolluri Nageshwar Rao has filed the above declaration suit OS.No. 6165 of 2024, in the HonbleV Junior Civil Judge, Hyderabad, in which you all are arrayed as defendants. As per the directions of the court date 26-12-2023 you and General Public are hereby directed to appear before the said court on 31-01-2024 at 10:30 am in respect of the above matter as otherwise the matter will be decided in your absence.
(By order of the Hon'ble Court)
**VENKAT PRASAD UKKALAM (18917)**
**V.SRINIVAS, SUNIL KUMAR PALNITKAR,**
**S.AMRUTH KIRAN,**
**G.V.NANRAYANA REDDY**
Advocates
# 302, MJR Elite, Lumbini Enclave,
Gachibowli,K.V.Ranga Reddy District-500032,
Contact: 8885043336 / 8985995859

# కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.గురువారం కొండాపూర్ డివిజన్ కొత్తగూడా కమ్యూనిటీ హాల్,అంజయ్య నగర్ వార్డ్ కార్యాలయం , మాదాపూర్ కమ్యూనిటీ హాల్ నందు సంక్షేమ పథకాల దరఖాస్తుల స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని,ప్రతి కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త పర్యవేక్షించాలని సూచించారు. జనవరి 6 వరకు కేంద్రాలలో ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను సంబందించిన అన్ని రకాల దరఖాస్తులను అందుబాటులో ఉంచి,వాటికీ సంబందించిన అధికారులు,మా సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని,ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల రూ.2500 ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేనివారికి ఇంటి స్థలం,5 లక్షల రూపాయల సాయం, ఉద్యమకారులు,అమరవీరుల కుటుంబాలకు 250 చదరవుగజాల ఇంటి స్థలం,గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్,చేయూత పథకం కింద నెలకు 4000 రూపాయల పింఛన్ దివ్యాంగులకు 6000 రూపాయల పింఛన లబ్దికొరకు అప్లై చేసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జంగం గౌడ్,నీలం లక్ష్మీనారాయణ ముదిరాజ్,కృష్ణ గౌడ్,నందు,విక్రమ్ చారి,కొండల్ రెడ్డి,హనుమంత,ఇంరోజ్,మహిళలు లక్ష్మి,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తా

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్ :మైనార్టీల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ బద్రుద్దీన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన గెలువుకు కృషిచేసిన మైనార్టీలను కడువులో పెట్టుకొని చూసుకుంటానని వారి సంక్షేమానికి సాయాశక్తిగా కృషి చేస్తారని హామీ ఇచ్చారు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసమే తను ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు.తనను భారీ మెజార్టీతో గెలిపించిన మైనార్టీ సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై కామాటిపుర పీఎస్‌లో ఫిర్యాదు

## కేటీఆర్ విడుదల చేసిన పుస్తకంపై ఫిర్యాదు చేసిన పులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్:మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై హైదరాబాద్ లోని కామటిపురా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేటీఆర్ తాజాగా కాంగ్రెస్ పార్టీ పై విడుదల చేసిన 27 పేజీల పుస్తకంలోని అభ్యంతరకర అంశాలపై కాంగ్రెస్ నేత, బహదూర్ పురా అసెంబ్లీ కాంగ్రెస్ కంటెస్టేడ్ అభ్యర్థి పులిపాటి రాజేశ్ కుమార్ ఈ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కామాటిపుర పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ కమల్ కుమార్ కు పులిపాటి రాజేశ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ కేటీఆర్ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. భారత దేశానికి స్వతంత్రం తీసుకురావడంలో ముఖ్య పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ ని 420 అని సంబోధించడంతోపాటు కాంగ్రెస్ పార్టీ అధికారిక చిహ్నం చెయ్యి గుర్తు పై 420 అని ముద్రించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ తీరుకు నిరసనగా కేటీఆర్ పై ఇండియన్ పీనల్ కోడ్, సెక్షన్ 499, 501, 505 పరువు నష్ట కేస్ బుక్ చెయ్యాలని కామాటిపురా ఇన్ స్పెక్టర్ ను పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు.

# అభివృద్ధి పనులు..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లోని శాస్త్రి నగర్ లో మరియు అడిక్మెట్ డివిజన్ నమిత గ్రాండ్ అపార్ట్మెంట్ లైన్ లో 24 లక్షల వ్యయంతో డ్రైనేజ్ పైప్ లైన్ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠాగోపాల్ గారు, ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, అడిక్మెట్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ముషీరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, అడిక్మెట్ కార్యదర్శి సురేందర్, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశవపురం అరుణ్, ఎయిర్టెల్ రాజు, శివ ముదిరాజ్, ముచ్చ కుర్తి ప్రభాకర్, రవి యాదవ్, ప్రవీణ్ ముదిరాజ్, భాస్కర్, శ్యాంసుందర్, మాధవ్, అబ్బు బాయ్, ఖలీల్, టైగర్ శీను, సుబ్బారావు, అనురాధ, డాక్టర్ విజయలక్ష్మి, ప్రేమలత రెడ్డి, మంగ, భాగ్యలక్ష్మి, యాదగిరి, రాజేష్, శైలేష్, సుదర్శన్, రాజు, లక్ష్మణ్, అదిల్, వాటర్ వర్క్స్ అధికారి డీజే మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రోడ్డు నిర్మాణం పనులు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గాంధీనగర్ డివిజన్ లోని మాధవరావు లేన్, వి వి గిరి నగర్ నుండి రెడ్డీ వైపు వెళ్లే వీధి,చిక్కడపల్లి స్ట్రీట్ నెంబర్ : 1, మరియు జగదాంబ హాస్పిటల్ పరిధిలో రూ: 67 లక్షల వ్యయంతో నూతన విడిసిసి రోడ్డు నిర్మాణం పనుల ప్రారంభించిన అనంతరం, గురువారంవి.వి గిరి నగర్ లో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం పనుల ను అధికారులతో కలిసి గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పావని వినయ్ కుమార్ పర్యవేక్షించారు.ఎలాంటి జాప్యం లేకుండా పనులు కొనసాగేందుకు పనుల్లో నాణ్యతప్రమాణాలు పాటిస్తూ త్వరగతిన రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెవాలని కార్పొరేటర్ గారు జిహెచ్ఎంసి అసిస్టంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్ మరియు వారి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.కార్యక్రమంలో బిజెపి నగర యువ నాయకులు శ్రీ ఎ.వినయ్ కుమార్ , బిజెపి సీనియర్ నాయకులు పి.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్,బండారి భారత్,లక్ష్మణ్ యాదవ్,సాయి కుమార్,సాయి కృష్ణ యాదవ్,మరియు వి వి గిరి నగర్ బస్తి నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల ఆరో తేదీన,,,,శ్రీశ్రీశ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయం

# అమ్మవారి పునః ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవం



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని ఉందా బజార్ దూద్ బౌలి అమ్మవారి పునః ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం 6/1/2024 శనివారం ఉదయం 6 గంటలకు అభిషేకము అలంకరణ జరగనున్నది. ఆ రోజు ప్రత్యేక పూజ అర్చన 9 గంటలకు దర్శనం తీర్థ ప్రసాదములు ఉంటాయి. ఈ కార్యక్రమానికి భక్తులు బస్తీ వాసులు పెద్ద ఎత్తున్న పాల్గొని అమ్మవారి కృప పొందాలని శ్రీశ్రీశ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయం ఆలయ కమిటీ వెల్లడించింది.

# మనోజ్ భాయ్‌కి ఘనంగా జన్మదిన వేడుకలు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో మనోజ్ భాయ్ పుట్టినరోజును ఆయన స్వగృహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మనోజ్ భాయ్ మాట్లాడుతూ... స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అని పాటలో ఉన్న కమ్మదనం నిజ జీవితంలో జరుగుతున్నప్పుడు ఆ ఆనందానికి హద్దులు ఉండవు స్నేహానికి వయసుతో సంబంధం ఉండదు. మంచి స్నేహితులు ఉంటే అన్నీ ఉన్నట్టే అంటూనే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు స్నేహితుల మధ్య జరిగినందుకు మనోజ్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమనికి నామాల కృష్ణ ,పద్మ పాండురంగం, నక్క రమేష్, , మల్లేష్ గౌడ్, హంశరం, వెంకటేశ్వర్లు ,సత్యనారాయణ,పోలీసుసత్తయ్య , దేవేందర్ , అశోక్ , రుదర్రం జగదీష్ ,తండు అంజయ్య గౌడ్ , మిత్రబృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వినాయక పార్క్ యోగ గ్రూప్ అసోసియేషన్ సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వినాయక పార్క్ యోగ గ్రూప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన సభలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు తో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ వినాయక పార్క్ యోగ గ్రూప్ సభ్యుల అసోసియేషన్ సభ్యులకు ఎల్లవేళలా ఋణపడి ఉంటానని స్పష్టం చేశారు. నా పై చూపిన ఆధారభిమానంలకు ధన్యుడినని, అన్ని కాలనీలను సమగ్ర అభివృఎద్ధి కి కృఎషి చేస్తానని తెలిపారు. నా మీద విశ్వాసం ఉంచి మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృఎదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్ , కేటీఆర్ కి, మన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పోరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు అభిమానులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ నా పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మరింత భాద్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృఎద్ధికి కృఎషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు వినాయక పార్క్ యోగ గ్రూప్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, రేణుక , విజయలక్ష్మి, రాణి, మాధవి, రాధా రాణి, హేమ తదితరులు పాల్గొన్నారు.

## 'బహుళ' సంపాదకురాలు 'జ్వలిత'కు సత్కారం



భారతీయ ఓబీసీ సమాఖ్య ఆధ్వ ర్యంలో ఆదర్శ ఉపాధ్యా యులకు తెలంగాణ ఉద్యమకారులకు సత్కారం జరిగింది. సావిత్రీబాయి పూలే జయంతిని పుర స్క రించుకుని జరిగిన ఈ వేడుకలో ఆదర్శ ఉపా ,ద్యాయురాలు, తెలంగాణ ఉద్య మకారిణి, రచయిత్రి , సంచలన ఫెమినిస్టు కవయిత్రి జ్వలితను ఘనంగా సత్క రించి అవార్డును ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క ముఖ్య అతి థిగా హాజరై జ్వలితను అభినందించారు.జ్వలిత మహిళలకు స్ఫూర్తి అని ప్రశం సించారు.జ్వలిత సంపాదకత్వంలో వెలువడుతున్న సాహిత్యపత్రిక 'బహు ళ'ను' సాహితీప్రపంచంలో సంచలనం రేపిన కథాసంకలనం 'మల్లెసాల'ను మం త్రి సీతక్కకు జ్వలిత బహుకరించారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్

# గడపగడపకు శ్రీరామజన్మ భూమి తీర్థ క్షేత్ర అయోధ్య అక్షింతల పంపిణి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ, కర్మన్ ఘాట్ లో అయోధ్య రాముని మొదటి పూజిత అక్షింతల ఊరేగింపు, పంపిణి కార్యక్రమం జరిగింది. గడపగడపకి అక్షంతలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్ల మల్లికార్జున్,వి హెచ్ పి వివేకానందనగర్ జిల్లా సంఘటన మంత్రి సాయి, సుధాకర్ ,మాధవనగర్ కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కార్యదర్శి నేమాల బెనర్జీ,గోపాల్ ముదిరాజ్,ఉమామహేశ్వరరావు,శ్యామ్ రెడ్డి,లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, భూపాల్ రెడ్డి,ముత్యాలు, అనసూయమ్మ, రజిత,మదాలస ఇంకా కాలనీ మహిళలు,ప్రముఖులు మొదలగు వారు పాల్గొని రాములవారి అక్షంతల్ని అందజేయడం జరిగింది. ఈ అక్షింతలు పూజ గదిలో ఉంచి 22 జనవరి 12గంటలకు అయోధ్య లో మోడీ గారి స్వ హస్తాలతో ప్రతిష్ట కార్యక్రమం టీవీ లో లైవ్ చూసి ఇంట్లో పెద్దలుచే ఆశీర్వచనం తీసుకొని,



సాయంత్రం 5దీపాలు వెలిగించి పండుగలా నిర్వహించుకోవాలనీ సూచించారు.

## దోనేటి సత్యంకు అరుదైన అవకాశం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్(సోషల్ మీడియా )గా దోనేటి సత్యం ఎంపికయ్యారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాజ్ నియామక పత్రాన్ని బుధవారం హైదరాబాద్ లోని నాంపల్లి రాష్ట్ర కార్యాలయంలో సత్యం దోనేటికి అందజేశారు. బీజేపీ పార్టీ సిద్ధాంతం... ఆదర్శాలకు అంకితమై పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. సహచర పార్టీ కార్యకర్తలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని వాటికి సోషల్ మీడియా ద్వారా విస్తృఎతంగా ప్రచారం చేయాలన్నారు. ముఖ్యంగా వెనకబడిన తరగతుల సమస్యలను గుర్తించి వాటిని పరష్కరించే దిశలో అడుగులు వేయాలని కోరారు. నాపై పూర్తి విశ్వాసాన్ని ఉంచి పదవిని ఇచ్చిన వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా శాయశక్తులా పార్టీ అభివృఎద్ధికి కృఎషి చేస్తానని ఈ సందర్భంగా దోనేటి సత్యం మీడియాతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సంజయ్ గనాటే, నందుభాయ్, ప్యారసాని వెంకటేష్, వెంకటేష్, రవీందర్ గౌడ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మౌన నేస్తాలు పుస్తకాలే!-కే.ప్రసన్నారామ్మూర్తి



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః పుస్తకాలు మౌననేస్తాలని, వాటిని తెరచి చూస్తేనే పుస్తకంలోని జ్ఞానం మనల్ని పలకరించ మన సొంతమవుతుందని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ (తెలంగాణ)తొలి ఛైర్మెన్ కే.ప్రసన్నారామ్మూర్తి పేర్కొన్నారు.గ్రంథాలయ ఉద్యోగులను ఆమె అభినందించారు. గ్రంథాలయ వ్యవస్థ బలోపేతానికి పాఠకులతోపాటు ఉద్యోగులు కలసినడవాలని ఆమె సూచించారు. చిక్కడపల్లిలోని సంస్థ ఈ కొత్తసంత్సర సంబరాలుచిక్కడపల్లి సంస్థ కార్యాలయంలో జరిగాయి.కార్యదర్శి పి.పద్మజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్జీఓస్కాలనీలో ఘనంగా సీనియర్ సిటిజన్స్ న్యూ ఇయర్ వేడుకలు

-ఎన్జీఓస్కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారం

-కేరమ్స్ అసోసియేషన్ నిర్వహణలో కేక్ కట్ చేసి సంబురాలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో కేరమ్స్ అసోసియేషన్ వారు నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్త సంవత్సరం మొదటి రోజున ఎన్జీఓస్కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన కొత్త సంవత్సరం వేడుకల సంబురాల్లో సీనియర్ సిటజన్స్ పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పంపన వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన కార్యదర్శి సోమయాజులు ప్రజా సంఘాల సలహదారులు వి.వి. సుబ్బారావులు పాల్గొనగా కేరమ్స్ అసోసియేషన్ సభ్యులు ఓమ్ ప్రకాష్ నాయకత్వంలో ఘనంగా టీ పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులందరు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతు సంబురాలు చేసుకుంటు గ్రూప్ ఫోటో దిగి కార్యక్రమ నిర్వాహకులు ఓమ్ ప్రకాష్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ తులసి నగర్ కాలనీకి చెందిన సోల్మన్ పీటర్ క్రిస్టినా పీటర్ దంపతుల కుమారుడు శ్యాముల్ పీటర్ (14) ఆత్మహత్య చేసుకున్నాడు . ఈ విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో షకీల్ మున్నా, కిరణ్ రెడ్డి, వెంకట్, శ్రీకాంత్, రాజేష్, అరుణ్, పద్మయ్య పాల్గొన్నారు.



ఆంగ్ల నూతన సంవత్సరం 2024 సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి రంగరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.







నూతన సంవత్సరం సందర్భంగా గురువారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మినీ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, ఈ ఏన్ సి జియా ఉద్దీన్.(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)



మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండేను జూబ్లీహిల్ ఫిలిం నగర్ లో కలసి బాలాజీ జ్ఞాపిక అందజేసిన కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నేషనల్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు కేటాయించడంలో తగిన చొరవ తీసుకోవాలంటూ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌ను కల్సిన పి.జె.ఏ. రాష్ట్ర కమిటీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరంలో, జిల్లాల్లో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపునకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని ప్రొగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కమిటీ ప్రతినిధుల బృందం ప్రత్యేకంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌ను మర్యాద పూర్వకంగా రాజ్‌భవన్‌లోకల్సి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్న సమస్యల గురించి వివరిస్తూ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపులో జరుగుతున్న సర్కార్ అలసత్వాన్ని నిరసించారు. ప్రాధాన్యత,ప్రాతిపదికన పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలను కేటాయింపు విషయంలో జోక్యం చేసుకోవాలని,గత రెండున్న దశాబ్దాలకు పైగా జిల్లాలతోపాటు రాజధానిగా ఉన్న హైదరాబాద్ కేంద్రంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గత 25 సంవత్సరాలుగా దరఖాస్తు చేసుకున్నప్పటికి ఇంటి స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం తరపున జాప్యం జరుగుతూ వస్తుందన్నారు. నిర్దిష్టమైన స్థలం ఉన్నప్పటికి ప్రభుత్వం తరపున జాప్యం జరుగుతూ వస్తుందని,కనీసం జి.ఓ.లుకూడ ఇవ్వకుండ తీరని తాత్సరం జరుగుతున్నదన్నారు. ఇంటి స్థలాలకోసం ఏదురుచూసి వందలాది మంది జర్నలిస్టులు ఇప్పటికే చనిపోయారని,అనేక మంది రిటైర్ అయ్యారని,పాత్రికేయ రంగంలో సుధీర్ఘకాలంపాటు సర్వీస్ చేసిన జర్నలిస్టులు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని,వారి కుటుంబాలు దిక్కుతోచని స్థితి కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. అవకాశం ఉన్నప్పలికి ప్రభుత్వంలో చలనం లేని దుస్థితి వేలాది మంది జర్నలిస్టులను మానసిక వేదనకు గురిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని కేంద్రంలో ఉన్న "ది జర్నలిస్ట్ కో –ఆపరేటివ్ హౌజింగ్ సోసైటీ లిమిటెడ్,జూబ్లీహిల్స్,హైదరాబాద్ ,జవహర్‌లాల్ నెహ్రూ సోసైటీ,హైదరాబాద్,ఇతర సోసైటీలకు ప్రాధాన్యత ప్రాతిపదికన స్థలాలు కేటాయించాలని ప్రొగ్రెసివ్ః జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మీ ద్వారా తెలంగాణ సర్కార్‌ను కోరుతుందన్నారు. సోసైటీల్లో సభ్యత్వంలేని వారికికూడ స్థలాలు కేటాయించాలని,సోసైటీలకు స్థలాలు ఇవ్వాలని,రెండున్నర దశాబ్దాల కుపైగా కోరుతున్నప్పటికి ఏలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. పాత్రికేయుల సమస్యలపై తమకు సానుకూల ధృక్పథం ఉందని,ఇళ్ళ స్థలాల విషయమై ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ పేర్కొన్నారు. పాత్రికేయుల డిమాండ్ సురక్షితమైదని, వారి సమస్యను పరిష్కరించడంలో తనవంతు సహకారం అందజేస్తానని ఆమె హామీ ఇచ్చారు. రాష్ట్ర గవర్నర్‌నుకల్సిన వారిలో ప్రొగ్రెసివ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు వి. వీరాంజనేయులు,ప్రొగ్రెసివ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరావు, రాష్ట్ర కార్యదర్శి ఎం. ఉద్రసీన్,సీనియర్ జర్నలిస్టు శ్రీలత,పి.జె.ఏ. హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు రంగయ్య,హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి రాంబాబు,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి శ్రేణుల నిరసన



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ నందు గల ఎర్రకుంట చెరువులో గత సంవత్సర కాలంగా కొద్ది కొద్దిగా కబ్జాలు చేస్తూ సగం చెరువుని ఆక్రమించుకోవడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో ఇరిగేషన్ ఎమోసి లేకుండా అనుమతులు ఇచ్చిన హెచ్ ఎం డి ఏ మున్సిపల్ అధికారులకు సహకరించిన రెవెన్యూ అధికారుల వైఖరిపై అలాగే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో గురువారం బిజెపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్





మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 134, ప్రగతి నగర్ నందు కలిగిన ఏకైక చెరువు ఎర్రకుంట అక్రమ నిర్మాణంపై బిజెపి పలుసార్లు కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఇరిగేషన్ ఎన్వోసీ లేనందున హెచ్ఎండిఏ ఇచ్చిన నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్ఎండిఏ కమిషనర్కి లెటర్ రాసి నెల రోజులు గడిచిన అనుమతులు రద్దు చేయకపోవడం చూస్తేనే అవినీతికి, ఆక్రమణకు హందా అధికారులు వత్తాసు పలుకుతున్నట్లు తెలుస్తోందన్నారు. హెచ్ఎండిఏ నిజాంపేట్ మున్సిపల్ అనుమతులు రావడానికి స్థానికంగా ఉన్న కార్పోరేటర్, మేయర్ భర్త ముడుపులు తీసుకుని సహకరించడమే కాకుండా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలము, చెరువు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్లో రెవెన్యూ ఎన్ఓసి ఏ విధంగా ఇచ్చారని? ప్రశ్నించారు. చివరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ భూమి, చెరువు నందు ఎన్నికల సమయంలో భారీ ముడుపులు తీసుకొని అనుమతులు ఇచ్చారన్నది స్పష్టమవుతుందన్నారు. ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారికి సహకరిస్తున్నారని అన్నారు. వాస్తవం ఏమిటంటే ఎర్రకుంట ఐరన్ ఫెన్సింగ్ తొలగించి కబ్జా చేసుకుని నిర్మాణ ప్రయత్నాలు చేస్తున్నారని గత మే నెలలో బిజెపి ఫిర్యాదు చేసిన ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుపోవడం అలుసగా చేసుకున్న కబ్జాదారులు దర్జాగా చెరువు ఆక్రమించుకొని, కొన్ని ప్రాంతాల్లో సిమెంట్ ఫెన్సింగ్ వేసుకొని, మరికొన్ని ప్రాంతాల్లో అనుమతి లేకుండానే అక్రమ మార్గంలో హందా నుండి అనుమతులు పొంది (చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ ఆక్రమించుకుని నిర్మాణంపై ఇప్పటివరకు ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు చర్యలు తీసుకోకుండా వారికీ ప్రత్యక్షంగా, పరీక్షంగా చెరువు కబ్జాకు సహకరిస్తున్న అన్నారు. అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా చెరువు ఆక్రమించుకొని, ఆక్రమా అనుమతులు పొంది, అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి, చెరువు ఆక్రమించుకున్న కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం మూడెకరాలు 134 సర్వేలో చూపిస్తుండగా, ఇరిగేషన్ ప్రకారం రెండెకరాలు ఏ విధంగా నోటిఫికేషన్ చేస్తారని దీని సరిదిద్దాలని సూచించారు. ఐరన్ పెన్సింగ్ వేసి చెరువును రక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయత పార్టీ జిపిఆర్ లేఔట్ కాలనీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున చెరువు వద్ద నిరసన దీక్ష చేస్తామని అవసరమైతే హైకోర్టు నాశ్రయించి చెరువును కాపాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, సెక్రెటరీ అరుణ్ రావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ముఖేష్, స్పోక్స్ పర్సన్ కౌశిక్ నాయుడు, రంగనాయకులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# మెట్రో రైల్ ఎం.డి. ఎన్.వి.ఎస్.రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గోవింద్‌రాఠి-వి. కిషన్ యాదవ్‌లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ మెట్రో రైల్ ఎం.డి. ఎన్.వి.ఎస్.రెడ్డిని సుల్తాన్‌బజార్ టి.జాక్ చైర్మన్ గోవింద్ రాఠి, అధ్యక్షులు వి. కిషన్ యాదవ్‌లు మర్యాద పూర్వకంగా ఆయన కార్యాలయానికివెళ్ళి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాకప్పి ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభ కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం.జి.బి.ఎస్.నుంచి ఓల్డ్ సిటీ గుండా ఫలక్‌ను మావర కు,అక్కడినుంచి శం షా బాద్ ఏయిర్ పోర్టువరకు మెట్రో రైట్ మార్గంను పొడిస్తు న్నందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు.

# ప్రజాపాలనలో వీరన్నగుట్ట వాసుల దరఖాస్తులు



హయత్ నగర్ మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు దరఖాస్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కు అధికారులు షిర్డీ సాయి నగర్ కాలనీ, వీరన్న గుట్ట గురువారం అవకాశం కల్పించారు. దీంతో కాలనీ వాసులు హయత్ నగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న స్త్రీ శక్తి భవనం వద్ద దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారి స్వప్న, ఏఈఈ, ఇంచార్జ్ రాకేష్, షిర్డీ సాయి నగర్, వీరన్నగుట్ట కాలనీ అధ్యక్షుడు డాక్టర్ కే.నరసింహ యాదవ్, ప్రధాన కార్యదర్శి శాగంటి కోటయ్య ముదిరాజ్, వీరన్న గుట్ట గౌడ సంక్షేమ సంఘ అధ్యక్షుడు వులుసు రవి గౌడ్, దేవేందర్, నరేష్, అశోక్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# టిఎన్‌జిఓ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంకు జరిగిన ఎన్నికల్లో నియామక పత్రాన్ని అందజేసిన టిఎన్‌జిఓనేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ. నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం నూతనంగా ఏన్నికలు జరిగాయి. ఈ ఏన్నికల్లో 27 మందితోకూడిన నూతన కమిటీను ఏకగ్రీవంగా ఏన్నికయ్యారు. ఈ ఏన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె. గంగాధర్‌లకు నియామక పత్రాన్ని టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. జగదీశ్వర్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీలు ప్రత్యేకంగా వారికి నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. అనంతరం నూతన రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు 27 మందితో కూడిన నూతన కార్యవర్గం పేర్లను వెల్లడించారు. ఇదిలా రాష్ట్ర అధ్యక్షులుగా గడ్డం జ్ఞానేశ్వర్ ఆరోసారికూడ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఏన్నిక కావడం ఎంతో అభినందనీయమని పలువురు ప్రశంసించారు.

# ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ డాక్టర్ జావేద్ అలీకి జేసీ బోస్ ఫెలోషిప్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ (ఎల్ వీ పీ ఈ ఐ) లో క్లినిషియన్ సైంటిస్ట్ గా పని చేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ జావేద్ అలీని 'జేసీ బోస్ ఫెలోషిప్‌తో సత్కరించారు. నేత్ర వైద్యంలోని డాక్రియాలజీలో ఆయన చేసిన విశేష సేవలను గుర్తిస్తూ ఈ ఫెలోషిప్‌ను సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డ్ (ఎస్ ఈ ఆర్ బీ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (భారత ప్రభుత్వం) అందజేసింది. ప్రముఖ శాస్త్రవేత్త సర్ జగదీష్ చంద్రబోస్ పేరు మీదుగా ఈ ఫెలోషిప్ ను అందజేశారు. ఆయన తన పరిశోధనకు నెలకు రూ. 25 వేల చొప్పున ఫెలోషిప్, ఐదేళ్ల పాటు ఏడాదికి రూ.15 లక్షల రీసెర్చ్ గ్రాంట్‌ను అందుకుంటారు. ఇన్‌స్టిట్యూట్ కూడా ప్రతి ఏడాది ఓవర్‌హెడ్ ఫండింగ్ కూడా పొందుతుంది. డాక్టర్ జావేద్ అలీ, ఓక్యులోప్లాస్టిక్ సర్జరీ, లాక్రిమల్ డ్రైనేజ్ సైన్సెస్‌లో గ్లోబల్ లీడర్, ఎల్ వీ పీ ఈ ఐ లో గోవింద్రం సెక్సరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డాక్రియాలజీకి అధిపతిగా ఉన్నారు. నేత్ర వైద్యంలో జర్నల్ సెమినార్లకు ఎడిటర్ ఇన్ చీఫ్‌గా వ్యవహరించారు. అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ ఫెలోషిప్ అవార్డు, శాంతి స్వరూప్ భట్నాగర్ ప్రైజ్ అందుకున్నారు. లాక్రిమల్ సర్జరీపై సమగ్ర పాఠ్య పుస్తకంతో సహా 605 ప్రచురణలతో నేత్ర వైద్యంపై జావేద్ అలీ ప్రభావం ఎంతగానో ఉంది. ఈ సందర్భంగా డాక్టర్ జావేద్ అలీ మాట్లాడుతూ జేసీ బోస్ ఫెలోషిప్ అందుకోవడం చాలా గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఇది నేత్ర వైద్యంలో డాక్రియాలజీని అభివృఎద్ధి చేయడం ప్రాముఖ్యతను చెబుతుందన్నారు. కంటి సంరక్షణలో పరిశోధన, ఆవిష్కరణలను ముందుకు తీసుకురావాలనే నా నిబద్ధతకు ఈ అవార్డు ఆజ్యం పోసిందన్నారు. లాక్రిమల్ డ్రైనేజ్ సైన్స్ ను అర్థం చేసుకోవడంలోనూ లోతుగా పరిశోధించడంలోనూ రోగుల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేయడంలోనూ అద్భుతమైన పురోగతికి దోహదం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ డాక్రియాలజీ విభాగంలో డాక్టర్ జావేద్ అలీ అసమానమైన సేవ చేశారన్నారు. ఆయన అంకితభావం ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును సంపాదించిపెట్టిందని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన జేసీ బోస్ ఫెలోషిప్‌ను అందుకున్నందుకు డాక్టర్ జావేద్ అలీకి ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ తరవున హృఎదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. డాక్టర్ అలీ ఈ రంగంలో చేసిన తిరుగులేని కృఎషి, నిబద్ధత ప్రశంసనీయమైనదన్నారు.

# బ్రేక్స్ ఇండియా రెవియా బ్రాండ్‌లో గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీదారు, సరఫరాదారుగా పేరు పొందిన బ్రేక్స్ ఇండియా సరికొత్త బ్రాండ్ 'రెవియా' క్రింద గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల చేసినట్లు బ్రేక్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుజిత్ నాయక్ తెలిపారు. మూడు బిలియన్ల డాలర్ల టీఎస్‌ఎఫ్ సమూ హంలో బ్రేక్స్ ఇండియా భాగమన్నారు. బ్రేక్స్ ఇండి యాలో నాణ్యత, భద్రతపై దృఎష్టి పెడుతున్నామని తెలిపారు. ఇది మా సరికొత్త బ్రాండ్ రెవియాకు కూడా మా బ్రాండ్ వాగ్దానం చేస్తుందన్నారు. ఇది మా కస్టమర్‌లకు ఎంతగానో స్ఫూర్తినిస్తుందన్నారు. మా బ్రాండ్‌ను పెంచుకోవడంలో భాగంగా ఇప్పుడు గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్‌ను పరిచయం చేస్తున్నామని తెలిపారు. ప్యాసింజర్ కార్లు, వాణిజ్య వాహనాల కస్టమర్లకు అందుబాటులో ఉంటుందన్నారు. మొదటి దశలో రెండు గ్రేడ్‌లు 80డబ్ల్యు90, 85డబ్ల్యు140 ప్రవేశపెడతున్నామని పేర్కొన్నారు. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోవడానికి, గరిష్ట రక్షణను అందించడానికి రూపొందించబడ్డాయన్నారు. 85డబ్ల్యు140 సరికొత్త ఏపీఐ జీఎల్ 5 స్పెసిఫికేషన్‌లకు అనుగుణంగా రూపొందించబడిందని తెలిపారు.

# ఆహుతులను ఆలరించిన శ్రీ రామ పాదుకా పట్టాభిషేకం





వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వనస్థలిపురం భక్త సమాజం వారి ఆద్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం వారి సహకారంతో స్థానిక గ్రంథాలయ భవన ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ రామ పాదుకా పట్టాభిషేకం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. బుధవారం సాయంత్రం నిర్వహించిన ఈకార్యక్రమానికి వేద పండితులు వేముల రాజేశ్వర్‌రావు, సిహెచ్‌విఆర్‌కె మూర్తి, బి. వెంకటేశం, ఎన్. రాజేందర్, ఎమ్. గోవర్ధన్, సుగ్గున శ్రీ రాములు, శ్రీనివాసపురం కాలనీ మహిళా భక్తులు విజయదుర్గ, మహిళా మండలి సభ్యులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రవచన కర్త ఎన్. రామచంద్ర మూర్తిని శాలువాతో సత్కరించారు. ప్రవచన సప్తాహం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందని ఈ సందర్భంగా కాలనీ వాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన శ్రీకృష్ణ యాదవ్-శ్రీనివాస్‌గౌడ్



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః భవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి పండిత్ గణేష్ జోషి, దేవాలయం ప్రధాన కార్యదర్శి కృష్ణా యాదవ్, వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌చారీల చేతులమీదుగా క్యాలండర్‌ను ఆవిష్కరించారు.

# సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సైదులు



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః దేశంలోనే మొట్ట మొదటి మహిళా టీచర్‌గా సావి త్రిబా యి నాడు దేశంలోని మహి ళలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దిన ఘనత కేవలం సావి త్రిబాయి పూలేకే దక్కు తుందని, నేటి మహిళలు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కులీకుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సైదులు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సావిత్రిబాయి పూలేకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోతుల రాజేందర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆంగ్ల నూతన సంవత్సరం 2024 సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో హైదర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోతుల రాజేందర్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కళలతోనే చదువులో ప్రగతి సాధ్యం!-రాగాఫైన్ ఆర్ట్స్ 'రాగరంజని'

రాగఫైన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ రాగరంజని అకాడమీ బాలలతో అకాడమీలో న్యూఇయర్ సెలబ్రేషన్స్ చేసారు. సొసైటీ, పారెంట్స్, పిల్లలకు రాగరంజని శుభాకాంక్షలు తెలిపారు. బాలల హె ల్త్ ,మైండ్ మంచిగా ఉండాలని ఆమె కోరారు. పిల్లలు భక్తిపాటలను ఆలపించారు. సర్వేజన సుఖినోభవంతు అని బాలలు ప్రార్థించారు. సందడి చేసారు. రాగరంజని మాట్లాడుతూ ఈయేడు రాగరంజని ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను పెంచుతామన్నారు. బాలలకు మంచి కీర్తి రావాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు. అకాడమీకి పారెంట్స్ తమ పిల్లలను శిక్షణకు పంపి సహకరిస్తున్నందుకు రాగరంజని కృతజ్ఞతలు తెలిపారు. కళలు, దైవభక్తి బాలల్లో గొప్ప వ్యక్తిత్వాన్ని ఇస్తాయని, దాంతో బాలల కెరీర్‌లో మంచి ఫలితాలు వస్తాయన్నారు. కళల్లో రాణించిన బాలలు చదువుల్లో ముందుంటారని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని రాగరంజని అన్నారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్‌న్యూస్

సింగరేణి కోల్ మెయిన్స్ సీఎండి గా నియమితులైన సందర్భంగా ఐఆర్ఎస్ ఎన్. బలరాం ని టిపిసిసి సెక్రెటరీ సూర్రజ్ తీవారి, టీపీసీసీ ఉపాధ్యక్షులు హర్కర వేణుగోపాల్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఫిబ్రవరి 11న పరిషత్‌లో వచన కవిత అధ్యయన శిబిరం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ సారస్వత పరిషత్తు ఇటీవల నిర్వహించిన యువ రచయితల సమ్మేళనానికి కొనసాగింపుగా ఫిబ్రవరి11వ తేదీ న యువ కవయిత్రులకు వచన కవిత్వంలో అధ్యయన శిబిరం నిర్వహించాలని నిర్ణయించారు. హైదరాబాదులో ఆబిడ్స్ తిలక్ రోడ్ లోని పరిషత్ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు సాగే ఈ శిబిరంలో కవిత్వ భాషా శైలి, శీర్షిక,వస్తువు, శిల్పం, ఎత్తుగడ, నిర్వహణ, ముగింపు మొదలైన అంశాలపై ప్రముఖ కవులు, విమర్శకులు శిక్షణ ఇస్తారు. యువ రచయితల సమ్మేళనంలో పాల్గొన్న కవయిత్రుల్లో సుమారు 50 మందిని వారి కవితల ఆధారంగా ఎంపిక చేసామని, ఇంకా ఎవరైనా పాల్గొనదలిస్తే ఇటీవల రాసిన స్వీయ కవితను, ఇతర వివరాలతో దరఖాస్తు పంపితే ఎంపిక చేస్తామని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను 9603727234 వాట్సాప్ నెంబరుకు ఈనెల 12వ తేదీలోగా పంపాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

# సెల్లార్ నిర్మాణాన్ని కూల్చేసిన కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ లోని హెచ్‌ఎమ్ టి శాతవాహన నగర్ లో అక్రమంగా నిర్మిస్తున్న సెల్లర్ ను కూకట్ పల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం కూల్చివేశారు. టౌన్ ప్లానింగ్ డెమోషన్ డి.సి.పి సుస్మిత మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో టి.పి.ఎస్ సోమేశ్వర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్‌ఎస్ పార్టీ మహిళా నాయకురాలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాళ్ళు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్కై ఫ్లై ఓవర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని సాగర్ రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ చౌరస్తాని ఫ్రీ సిగ్నల్ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు.ఎస్. ఆర్.డి.పీ.పనుల్లో భాగంగా దాదావు 658 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.దాదావు అన్ని ఫ్లైఓవర్లు,అండర్ పాస్ పనులు పూర్తి కావడం జరిగింది.ఎల్.బి.నగర్ జంక్షన్ వద్ద కుడి,ఎడమ ఫ్లై ఓవర్లు,అండర్ పాసులు,నాగోల్ జంక్షన్ ఫ్లై ఓవర్,కామేనిని జంక్షన్ వద్ద రెండు వైవులా ఫ్లై ఓవర్లు,చింతలకుంట జంక్షన్ వద్ద అండర్ పాస్,బైరమల్ గూడ(ఆలేఖ్య టవర్స్) జంక్షన్ వద్ద రెండు ఫ్లైఓవర్లు నిర్మించడం జరిగింది.ప్రస్తుతం ఆలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవెల్ నూతన స్కై ఫ్లైఓవర్ పనులు తుది దశకు చేరుకోవడం జరిగింది అని తెలిపారు.సంక్రాంతి వరకు పనులు పూర్తి స్థాయిలో జరుగుతాయి అని ఆశాభావం వ్యక్తం



చేశారు. పనులు పూర్తి అయ్యాక ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని తెలిపారు.కరోన సమయంలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం వల్లే రోడ్డు వెడల్పు పనులు,ఫ్లై ఓవర్ పనులు వేగవంతంగా చేయడం జరిగిందని తెలిపారు. పనుల్లో కొన్ని ఆటంకాలు రావడం జరిగింది.అయిన కూడా మేము భయపడకుండా వారిని ప్రేమతో ఒప్పించి రోడ్డు వెడల్పు పనులు చేయడం జరిగిందని తెలిపారు. అప్పుడు అలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఇప్పుడు మీరు అభివృాఎద్ధి ఫలాలు అనుభవిస్తున్నారు అని తెలిపారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో గజ్జల మధుసూదన్ రెడ్డి,జక్కిడి మల్లారెడ్డి,మధుసాగర్,మహేష్ రెడ్డి,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ వినియోగదారులకు అరుదైన అవకాశం

**● చార్జింగ్‌తోనే వందల కిలోమీటర్ల ప్రయాణం ● పెట్రోల్ డీజిల్‌తో పోలిస్తే చాలా ఆదా అవుతుంది ● మారుతున్న కాలానికి అనుగుణంగా ఎలక్ట్రిక్ బైకులు రావడం అభినందనీయం ● కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఎలక్ట్రిక్ వెహికల్స్ అత్యాధునిక టెక్నాలజీ తోటి రావడం, వినియోగ దారులకు ఉపయోగపడడం అభినందనీయమని కూకట్ పల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాధవరం కృా ఎష్ణారావు అన్నారు. తెలంగాణలో గురువారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కూకట్ పల్లిలోని వై జంక్షన్ లో సాయి సమీరా ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను







ఎలక్ట్రిక్ బైక్ షోరూం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా సత్తి రెడ్డి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెట్రోల్ డీజిల్ కారణంగా వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు వినియోగదారులకు ఎక్కువ ఖర్చు అవుతున్న తరుణంలో చార్జింగ్ వెహికల్ తీసుకురావడం అది మారుతున్న కాలానికి అనుగుణంగా రూపొందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శ్రీ సాయి సమీరా పవర్ ఎలక్ట్రిక్ వెహికల్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నల్లమిల్లి సమీర్ రెడ్డి మాట్లాడుతూ వినియోగ దారులకు ఎలాంటి ఇబ్బంది తాము ప్రారంభిస్తున్న ఎలక్ట్రిక్ వెహికల్ (సాయి సమీరా ఎలక్ట్రిక్ బైక్) సంస్థ సేవలందిస్తుందన్నారు. భీమేశ్వర్ రెడ్డి, డీఐజీ వి. సత్యనారాయణ, ప్రముఖ సంఘ సేవకులు పి.ఎస్.ఆర్.కె. భగ వాన్, సర్పా రావు నాయుడు, డాక్టర్ వెంకటేశ్వ రరావు, చక్రవర్తి, వెంకటరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో ప్రాణాలు పోగొట్టుకుంటున్న యువత

సికింద్రాబాద్,మేజర్ న్యూస్: శ్రీ జి శంకర్ రాజు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ , మొహమ్మద్ ఆదిల్ – ఏ ఎస్ ఐ , సిద్దూ–పిసి మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో వివిధ పాఠశాల మరియు కళాశాల ఎన్సిసి గర్ల్స్ విద్యర్తులకు బైసన్ ట్రైనింగ్ గ్రౌండ్ , సికింద్రాబాద్ నందు రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై అవగాహన కలుగ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలి అన్నారు. రోడ్డు దాటనప్పుడు ఏ విదమైన జాగ్రత్తలు పాటించాలి అని తెలియజేసారు. చిన్నతనం నుండే ట్రాఫిక్ నియమాల పై అవగాహన పెంచుకొని, పెద్దయిన తరువాత వాటిని పాటించాలి అని అన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్ గురించి వివరించడం జరిగింది. యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ నిర్లక్ష్యముగ వాహనాలు నడువుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు అని అన్నారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపినచో అది చట్టరీత్య నేరమని తెలిపినారు. మోటారు వాహన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పబ్లిక్ రోడ్లపై ఎవరూ వాహనం నడపకూడదు. అలా వాహనాలు నడిపినచో 5000 వరకు చలాన్, మరియు మూడు నెలల



జైలు శిక్షను కూడా విధిస్తారు. 18 సంవత్సరములు నిండిన యువత ముందుగ లెర్నింగ్ లైసెన్సు తీసుకోని, డ్రైవింగ్ నేర్చుకొని తరువాత పర్మినెట్ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. సమాజంలో జరిగే నేరాలపట్ల పౌరులు జాగ్రత్తగా ఉండాలి అన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలి మరియు తల్లి తండ్రులను, గురువులను పూజించాలి అని చెప్పారు ముఖ్యంగా విద్యార్థులు ఈ వయసు నుంచే పట్టుదల, కృాఎషి, ఆత్మ విశ్వాసం అలవర్చుకోవాలి అన్నారు మరియు వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఇట్టి కార్యక్రమానికి సుమారు 350 మంది ఎన్సిసి విద్యార్థులు మరియు సిబ్బంధి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీ జి.శంకర్ రాజు, ఏసిపి ట్రాఫిక్ శిక్షణా సంస్థ, బేగంపేట్, హైదరాబాద్ వారితో పాటు మొహమ్మద్ ఆదిల్ – ఏఎస్ఐ, సిద్దూ–పిసి మరియు క్యాంప్ కమాండెంట్ ఆనంద్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ మీను తోమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం

**కబ్జాలు చేస్తే సహించేది లేదు : బండి రమేష్**



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం ప్రజా పలన కార్యక్రమంలో భాగంగా అల్లాపూర్ డివిజన్‌లో ఆయన పాల్గొని ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు సహకరిస్తున్నారా? లేదా అని పలువురు మహిళలను అడిగి ఆరా తీశారు. అధికారులు సహకరించకపోతే తమకు నేరుగా ఫోన్ చేయాలని బండి రమేష్ మహిళలకు తెలిపారు. బేగంపేటలోని కొంతమంది భూదందాలు చేస్తున్నారని అదేవిధంగా కూల్చివేయిస్తున్నారని బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఎంతటి వారు అయినా సరే పేదల ఇల్లు కూల్చివేస్తే సహించేది లేదని తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృషిటకి తీసుకు వెళ్తానని తెలిపారు. బెదిరింపులకు పాల్పడితే పోలీస్ కేసులు తప్పవని హెచ్చరించారు. అల్లాపూర్ డివిజన్‌లో ప్రజా పాలనలో ఇప్పటి వరకి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు వచ్చే విధంగా చూడాలని కిందిస్థాయి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సి.సుంకన్న, కోప్పిశెట్టి దినేష్ కుమార్ , సతీష్ రెడ్డి, విఠల్ రెడ్డి, నరసింహ యాదవ్, సాంబశివరావు, నాగరాజ్, శ్రీధర్ ,అసద్, ప్రవీణ, అజయ్, రాజారావు, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# 66వ ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆఫ్ ప్రసూతి, గైనకాలజీ 2024కు ఆతిథ్యం ఇవ్వనున్న హైదరాబాద్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రసూతి గైనకాలజీ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు ప్రతిష్టాత్మకమైన '66వ ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆఫ్ ప్రసూతి గైనకాలజీ 2024'ను మాదాపూర్లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించనున్నట్లు ఎఫ్ ఐ జీ వో ట్రెజరర్, ప్రసూతి గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్, ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎస్ శాంత కుమారి తెలిపారు. ఈ మేరకు పంజాగుట్టలోని మెర్క్యురీ హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 7వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభించనున్నారని తెలిపారు. గౌరవ అతిథులుగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) హాజరుకానున్నారన్నారు.

ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ (ఏ ఐ సీ వో జీ), ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజీ సొసైటీస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ వో జీ ఎస్ ఐ)లో ప్రధానమైనదన్నారు. ఇది 270 సొసైటీలను కలిగి ఉందన్నారు. ఎఫ్ వో జీ ఎస్ ఐ హోస్ట్ చేసే అన్ని కాంగ్రెస్‌లకు తల్లిలాంటిదన్నారు. అఖిల భారత కాంగ్రెస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. దేశ, విదేశాల నుంచి చాలా మంది గైనకాలజిస్టులు ఈ కాంగ్రెస్‌కు హాజరుకానున్నారని చెప్పారు. ఎఫ్ వో జీ ఎస్ ఐలో నలభై వేల మంది సభ్యులు కలరన్నారు. దాదావు పదకొండు వేల మంది సభ్యులు జనవరి 6 నుంచి 10వ తేదీ మధ్య జరగనున్న ఈ సమావేశానికి హాజరుకానున్నారని తెలిపారు. ఎఫ్ వో జీ ఎస్ ఐ 70 ఏళ్ల చరిత్రలో హైదరాబాద్ ఈ సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడం ఇది నాలుగోసారని చెప్పారు. చివరిసారిగా 2011లో హైదరాబాద్ ఆతిథ్యం ఇచ్చిందన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉంటే తప్ప, సమాజం పురోగతి సాధించదన్నారు. మాతాశిశు మరణాలను తగ్గించడానికి ప్రభుత్వంతో పాటు కృాఎషి చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ అతి తక్కువ మాతాశిశు మరణాల రేటును కలిగి ఉందన్నారు. సింగిల్ డిజిట్ మాతృాఎ మరణాల లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎక్కువ కాలం పట్టదు కాబట్టి చాలా అదృాఎష్టవంతులమని చెప్పొచ్చన్నారు. మేము ఫోకస్ చేయబోయే ముఖ్యమైన విషయం.. 'ధీర – మహిళలపై హింసకు నో చెప్పండి అన్నారు. 2016లో దీనిని ప్రారంభించామన్నారు. మేము దీనిని సమర్థిస్తున్నామన్నారు. ఎందుకంటే, ఆపదలో ఉన్న స్త్రీని సంప్రదించే మొదటి స్థానం గైనకాలజిస్ట్ అన్నారు. మా సభ్యులకు మార్గనిర్దేశం చేయడానికి, సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. 9 నుంచి 11 ఏళ్ల పిల్లలను మహిళలపై జరుగుతున్న హింసపై చైతన్యం కలిగించడానికి రెండు గంటల ఆన్‌లైన్ కోర్సు కూడా ప్రారంభించామని చెప్పారు. ఇప్పుడు శారీరక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఎఫ్ వో జీ ఎస్ ఐలో సుమారు ఆరు వేల మంది గైనకాలజిస్ట్‌లు మాస్టర్ ట్రైనర్‌లుగా మారారన్నారు. వీరు దేశవ్యాప్తంగా పిల్లలకు శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. ఇప్పటి వరకు సుమారు మూడు లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా కవర్ చేయబడ్డారన్నారు. ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థ ఎఫ్ ఐ జీ వో (ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ గైనకాలజీ అండ్ ప్రసూతి శాస్త్రం) కోశాధికారిగా దీరను ప్రపంచవ్యాప్తంగా.. నేను సందర్శించే దేశాలకు తీసుకువెళుతున్నానని



తెలిపారు. ప్రసూతి శాస్త్రం, గైనకాలజీ రంగంలో ఇటీవల పోకడలు, పురోగమనాలను తెలియజేయడం ఈ కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ప్రసూతి వైద్యం, ఆబ్జిన్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీస్, పర్యావరణం, పునరుత్పత్తి, లైంగిక పునరుత్పత్తి హక్కులు, ఆరోగ్యం, పెల్విక్ మెడిసిన్ తదితర అంశాలపై దృాఎష్టి సారిస్తుందన్నారు. వార్షిక వైజ్ఞానిక సదస్సులో ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్టులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, పరిశోధకులు, అభ్యాసకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, వైద్యులు, ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన నిపుణుల జ్ఞానం, సామర్థ్యాలతో భవిష్యత్తు పరిశోధనలకు మార్గం సుగమం చేస్తారని చెప్పారు. కొత్త ప్రసూతి శాస్త్రం, స్త్రీ జననేంద్రియ వ్యూహాలను నేర్చుకోవడం, కలుపుకోవడం, నాణ్యత, సంరక్షణ రోగి ఫలితాలలో ఇది సహాయపడుతుందని తెలిపారు. ఈ కాంగ్రెస్ లో ముఖ్యాంశాలు.. 25 ప్రీ కాంగ్రెస్ వర్క్‌షాప్‌లు, సీఎంఈ, 60 మంది ప్రఖ్యాత అంతర్జాతీయ ఫ్యాకల్టీలు, వెయ్యి మంది నేషనల్ ఫ్యాకల్టీలు, పన్నెండు వందల మంది మౌఖిక, పోస్టర్ ప్రెజెంటేషన్ లు ఉండనున్నాయన్నారు. దాదావు పన్నెండు వేల మంది ప్రతినిధులు పాల్గొననున్నారని చెప్పారు. మాతృాఎ మరణాలను తగ్గించడం, ఎస్ డీ జీ 2030 లక్ష్యాలను సాధించడం, మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంపై ఈ సదస్సు దృాఎష్టి సారించనుందన్నారు. ఈ కాంగ్రెస్‌కు సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా హాజరుకానున్నారని తెలిపారు. రానా దగ్గుబాటి, నాగ్ అశ్విన్, శోభితా ధూళిపాళ, శ్రీలీల, ప్రియాంక దత్, స్వప్నా దత్, పాలక్ గులియా రానున్నారన్నారు. మహిళలపై హింస అనేది అత్యంత అవమానకరమైన మానవ హక్కుల ఉల్లంఘనగా ఉందన్నారు. ఇది దాదావు 38 శాతం మంది భారతీయ మహిళలపై ప్రభావం చూపుతుందన్నారు. మనం గుర్తించేది చాలా తక్కువ మాత్రమేనని, లెక్కల్లోకి రానివి ఇంకెన్నో ఉన్నాయన్నారు. యువతులు, మహిళలు, ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్ట్‌లను చైతన్యవంతం చేయడానికి, అన్ని రంగాలకు చెందిన ఇతరులను భాగస్వామ్యం చేయడానికి ధీర – మహిళలపై హింసకు నో చెప్పండి అనేది ప్రారంభించనున్నామని చెప్పారు. జనవరి 8, 2024 మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల మధ్య ఇది కాంగ్రెస్ పబ్లిక్ ఫోరమ్‌కు అంకితం చేస్తామన్నారు. ఈ సందర్భంలో సర్టిఫికేషన్ కార్యక్రమం ఉందన్నారు. ఇది దాదావు 3700 పాఠశాలలను కవర్ చేసిందన్నారు. 6900 మంది ఉపాధ్యాయులు, మూడు లక్షల మంది పిల్లలకు శిక్షణ ఇచ్చిందన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సెషన్ జనవరి 9, 2024న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల మధ్య నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌లో ప్రొఫెసర్ మైక్ రాబ్సన్ మా అంతర్జాతీయ అధ్యాపకులలో ఒకరుగా ఉన్నారన్నారు. ఆయన సిజేరియన్‌ల కారణాలను విశ్లేషించడం, రేట్లను ఆప్టిమైజ్ చేయడంలో చేసిన పనికి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారని చెప్పారు.

# లాల్‌బహదూర్ స్టేడియంలో టి.ఎన్.జి.ఓ. యెట్టం సదానంద్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీ నాయకత్వంలో యెట్టం సదానంద్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఘనంగా ప్రారంభం అయింది. ఈ ప్రారంబోత్సవ వేడుకలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఫహీమ్ ఖురేషి,డి.పి.ఆర్.ఓ. భానుప్రసాద్,జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎన్.సుధాకర్‌రావు,టి.ఎన్.జి.ఓ.అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వేంకట్,సీమా ముజీబ్,జానకి గౌరవ అధితులుగా విచ్చేశారు. జింఖానా గ్రౌండ్‌లో ఈనెల 4వ తేదినుంచి 9వ తేదివరకు నాకౌట్ మ్యాచ్‌లో మొత్తం 26 జట్లు పాల్గొంటున్నట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. ఈనెల 10, 11వ తేదిల్లో లాల్ బహదూర్ స్టేడియంలో సెమీ ఫైనల్,ఫైనల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్. విక్రమ్‌కుమార్,కోశాధికారి జె. బాల్‌రాజ్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు ఉమర్‌ఖాన్, కె.శ్రీనివాస్,ఎం.ఏ.ముజీబ్,ఇ. నరేష్‌కుమార్,సుజాత,ఖాలీద్,వైదిక్, బి.శంకర్ ,శ్రీధర్,ముఖీమ్,అసదుద్దీన్ హుస్సేనీ,మహ్మద్ వహీద్,ముస్తఫా,షరీఫ్‌తోపాటు వివిధ యూనిట్ల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# జియాగూడలోని ఇమాంపురాలో శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ తరపున రాముడి అక్షింతలు–శ్రీరామ భూమి పోస్టర్ ఆవిష్కరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃజియాగూడ ఇమాంపురాలోని శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్,అయోధ్యనుంచి తీసుకువచ్చిన ఆక్షింతలుశ్రీరామ భూమి పోస్టర్,సూచనల పత్రానిన ఇమాంపురాలోని గడప గడపకు విచ్చేసి,మహిళలకు పళ్ళెంలో ప్రత్యేకంగా నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదిన అయోధ్య లోని రాంలాలా ప్రతిష్ట మహోత్సవం జరుగుతున్నందున,జియాగూడ ప్రజలు ఆ రోజున దీపావళి పండుగ ఏలా జరుపుకుంటామో అదేవిధంగా రాంలాలా ప్రతిష్ట మహోత్సవాన్ని జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్. ప్రముఖ్ సి.రాజేష్, సి. పురుషోత్తం,సంఘం ప్రతినిధులు జి.మహేందర్, జి.సురేందర్ కుమార్,సి.వెంకటేష్, కె. బాలప్రసాద్,సి.శ్రీను,బి.జె.పి. మహిళా నాయకురాలు కమల బాయి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల మనసు గెలుచుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద : విద్యావేత్త, వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి



దుందిగల్ మేజర్ న్యూస్ : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రజల మనసు గెలుచుకున్నారని అని విద్యావేత్త, వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎంఎల్‌ఆర్‌ఐటీ విద్యాసంస్థల అధినేత, విద్యావేత్త, వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మర్రి లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతుడు, యువ నాయకుడు అయిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేసి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆశీర్వాదం, మీలాంటి గొప్ప వ్యక్తుల మద్దతు ఉంటే నియోజవర్గ అభివృా ఎద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందన్నారు. ఆనంతరం హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సభ్యులు కశ్మీర్ – కన్యాకుమారి వరకు దాదావు 3800 కిలోమీటర్ల రైడ్ ను పూర్తి చేసుకున్న సంధర్భంగా కలిసి ఎమ్మెల్యే కేపీ.వివేకానందకు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కౌన్సిలర్ సాయి యాదవ్, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ఫౌండర్ రవీందర్ నందనూరి, కశ్మీర్ – కన్యాకుమారి టీమ్ మెంబెర్స్ వై.రవీందర్ రెడ్డి, సురేష్ బాబు, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ కోర్ మెంబర్ భీమ్ సింగ్, సభ్యులు భాస్కర్, బాల్ రాజ్ యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల కష్టాలు తీర్చేది కాంగ్రెస్ మాత్రమేనని, అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ గ్యారెంటీ పథకాల చేరుతాయని, ప్రజాపాలన సభల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కోరారు. గురువారం మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజాపాలన గురించి ఇతర పలు విషయాల గురించి హరివర్ధన్ రెడ్డితో కొలన్ హన్మంత్ రెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లుగా కేసులు ఉన్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జంట నగరాల్లో గతంలో పలు క్రిమినల్ కేసుల్లో ఉండి, సంబంధిత పోలీస్ స్టేషన్లలో రౌడీషీటర్లుగా నమోదు అయిన రౌడీలను గురువారం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా వారందరిని తన కార్యాలయానికి పిలిపించి,వారికి తగిన కౌన్సిలింగ్ నిర్వహించి,ఇకనుంచి జీవితంలో క్రిమినల్ కేసులపట్ల ఏమాత్రం భాగస్వామ్యం కాకుండ,జనజీవన స్రవంతిలోకి వచ్చి,సమాజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.



# సెలెక్టెడ్ హోమ్ 'జిప్పీ సర్వీసు' ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని ఎయిర్ పోర్ట్ స్టోర్ సెలెక్టెడ్ హోమ్ లో 'జిప్పీ సర్వీసు' ను ఆవిష్కరించారు. ప్రయాణికుల దుస్తుల అవసరాలను తీర్చడానికి ఈ ప్రత్యేకమైన సేవను అందిస్తుంది. మునుపెన్నడూ చూడని విధంగా వినూత్నమైన ఈ 'జిప్పీ సర్వీస్' అనేది బ్రాండ్ తో సంబంధం లేకుండా సహజమైన వస్త్ర సంరక్షణను అందించనుంది. ఈ సేవలో భాగంలో వస్త్ర సంరక్షణ, శ్రేష్ఠత, సౌలభ్యంపై నిబద్ధతతో పని చేస్తుంది. ముఖ్యమైన సందర్భాలలో కస్టమర్లు తమ వస్త్రధారణ అనేది ప్రొఫెషనల్‌గా కనిపించడం కోసం సెలెక్టెడ్ హోమ్ నిపుణుల టీమ్ పై ఆధారపడవచ్చు. ఈ టీమ్ ఆకర్షణీయంగా కనిపించేందుకు పని చేస్తారు. దీనిని అనుసరించి ప్రతి వస్త్రం ప్రత్యేకంగా రూపొందించిన బ్లేజర్ కవర్‌లలో కచ్చితమైన ప్యాకేజింగ్‌ను కలిగి ఉంటుంది. ఇది సెలెక్టెడ్ హోమ్‌చే రూపొందించబడింది. ఇది ప్రయాణ సౌలభ్యానికి అనువైనది. వేషధారణను మరింత పెంచుతుంది. ప్రతి రోజు ఉదయం 10:30 నుంచి రాత్రి 10:30 గంటల వరకు ఈ స్టోర్ ఉంటుంది. కొత్త ప్రమాణాలను సెట్ చేయడం వీరి ప్రత్యేకత. ఈ సర్వీస్ విదేశీ ప్రయాణికుల సౌలభ్యం, సామర్థ్యానికి ఉపకరిస్తుంది. వస్త్ర సంరక్షణ ప్రమాణాలలో తాజా బెంచ్‌మార్క్‌ను స్థాపిస్తుంది. సెలెక్టెడ్ హోమ్ జిప్పీ సర్వీస్ కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడంలో బ్రాండ్ నిబద్ధతకు నిదర్శనం. ఈ ప్రత్యేకమైన సదుపాయాన్ని అందించడం కోసం.. బ్రాండ్‌తో సంబంధం లేకుండా ప్రయాణికుల కోసం వస్త్ర సంరక్షణను పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టుకుంది. సెలెక్టెడ్ హోమ్ గురించి సెలెక్టెడ్ హోమ్ అనేది పురుషుల కోసం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ బ్రాండ్. ఇది డెన్మార్క్‌కు చెందినది. ఇది వినియోగదారులకు ఆకర్షణీయమైన ధర, ప్రత్యేకమైన శైలిలో అందిస్తుంది. ప్రోగ్రెసివ్ స్టైల్‌లకు అత్యద్భుతమైన టచ్ ను అందిస్తుంది. ఏ వార్డ్‌రోబ్‌లో అయినా ఇమిడిపోయే కలెక్షన్‌లను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పరిమాణం కంటే నాణ్యతే ముఖ్యమనే ధోరణితో ముందుకు వెళ్తున్నారు. సెలెక్టెడ్ లో ఎప్పటికీ స్టైల్‌ను మిస్ కావడం లేదు. నాణ్యతలో రాజీ లేదు. భారతదేశంలో 26 ప్రత్యేక బ్రాండ్ అవుట్‌లెట్‌లను, 76 షాప్-ఇన్-షాప్‌లను కలిగి ఉంది. సెలెక్టెడ్ ఆన్‌లైన్‌లో ..లో అందుబాటులో కలదు. **బెస్ట్ సెల్లర్ ఇండియా గురించి:** బెస్ట్ సెల్లర్ ఇండియా బెస్ట్ సెల్లర్ లో ఒక భాగం. 1975లో డెన్మార్క్ లోని యూరప్‌లో స్థాపించబడిన కుటుంబ యాజమాన్యంలోని ఫ్యాషన్ కంపెనీ అయిన బెస్ట్‌సెల్లర్‌లో భాగం. ప్రపంచ వ్యాప్తంగా, 2,800 పైగా దుకాణాలు, 12,000 బ్రాండ్ స్టోర్‌ల ద్వారా 46 దేశాలలో బెస్ట్‌సెల్లర్ ఉంది. మహిళలు, పురుషులు, యుక్తవయస్కులు, పిల్లలకు వేగంగా సరసమైన ఫ్యాషన్‌ని అందిస్తున్నారు. మా ఉత్పత్తులు ఆన్‌లైన్‌లో, బ్రాండెడ్ చైన్ స్టోర్‌లలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న బహుళ-బ్రాండ్, డిపార్ట్‌మెంట్ స్టోర్‌లలో అందుబాటులో ఉన్నాయి. బెస్ట్ సెల్లర్ ఇండియా బెస్ట్ సెల్లర్ బ్రాండ్‌లు జాక్‌జోన్స్, వెరో మోడా, ఓన్లీ, సెలెక్టెడ్ హోమ్, జాక్‌జోన్స్ జూనియర్, వెరో మోడా గర్ల్ ఇండివ్యాషన్‌లను మార్కెట్ చేయడంతో పాటు విక్రయిస్తుంది. బెస్ట్ సెల్లర్ ఇండియా ప్రస్తుతం 331 ప్రత్యేకమైన బ్రాండ్ అవుట్‌లెట్‌లను కలిగి ఉంది. భారతదేశం అంతటా బహుళ-బ్రాండ్ స్టోర్‌లలో 1537 షాప్-ఇన్-షాప్‌లలో ఉంది.

# బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడిగా చిట్టూరి హరీష్



విజయవాడ, మేజర్ న్యూస్: సింగ్ నగర్ కు చెందిన ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కోశాధికారి చిట్టూరి హరీష్ ను విజయవాడ బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడిగా నియమించినట్టుగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యన్.మారేష్ తెలిపారు. నగరంలో జరిగిన బీసీ కులాల సమావేశానికి విచ్చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య,ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ చేతుల మీదుగా నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల అభివృద్ధి కోసం పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన నాయకులు మోహనరావు,తిరుమల రావు,కర్రి మణికంత,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి మఠం ఈశ్వరి దేవి అమ్మవారికి సారె సమర్పణ



విజయవాడ, మేజర్ న్యూస్: విజయవాడ సత్యనారాయణ పురం ఫుడ్ జన్షన్ లోని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం కార్యాలయం నుండి నేడు కడప జిల్లా బ్రహంగారి మఠంలో ఉన్న ఈశ్వరి దేవి మఠం నందు జరుగనున్న ఈశ్వరి దేవి ఆరాధన మహోత్సవాలకు గురువారం అన్ని జిల్లాల నుండి అమ్మవారికి సారే సమర్పించడానికి ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి అధ్వర్యంలో పెద్దయెత్తున తరలి వెళ్ళారు. సంఘ కార్యాలయంకు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ విచ్చేసి అమ్మవారికి సమర్పించే పసుకు,కుంకుమ చీర, సారే కార్పొరేషన్ తరువున అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కల్లూరి శ్రీవాణి అధ్వర్యంలో ఈశ్వరి దేవి అమ్మవారు ఆరాధనకు పెద్ద ఎత్తున మహిళలను తీసుకు వెళ్లి విజయవంతం చేయడం అభినందనీయం అన్నారు. భక్తులు అంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ నాయకులు నవతా,చైతన్య,లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గడ్డం జ్ఞానేశ్వర్-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్‌ల ఎన్నిక





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘంకు నూతనంగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నూతనంగా రాష్ట్ర అధ్యక్షులుగా గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె. గంగాధర్‌లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా కస్తూరి వేంకటేశ్వర్లు వ్యవహారించారు. ఈ సందర్భంగా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికయిన గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్‌లు మాట్లాడుతూ తమపట్ల నాల్గవ తరగతి ఉద్యోగులు చూపిన నమ్మకానికి,తాము ఏమాత్రం ఉద్యోగులకు వమ్ము చేయకుండా,వారు ఏదుర్కొంటున్న సమస్యలపై తాము రాజీలేని పోరాటంచేసి,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేదిశగా పాటుపడతామన్నారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకు తమవంతు కృషి చేస్తామని వారు చెప్పారు. తమను ఏకగ్రీవంగా ఏన్నికున్న నాల్గవ తరగతి ఉద్యోగులందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడమేగాక, తాము వారికి ఎంతో రుణపడి ఉన్నామన్నారు.

## డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ , గోల్నాక డివిజన్, గోవింద్ నగర్ లో, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ గారితో కలిసి 29.50 లక్షల నిధులతో చేపట్టిన డ్రైనేజీ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైనేజీ పైపు లైన్ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బస్తి ప్రజలు, సంబంధిత అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ జాగరుక్త దివస్‌ను ప్రతి నెలలో బుధవారం నిర్వహిస్తాం-నగర జాయింట్ సి.పి.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏడ్యుకేట్ అండ్ ఏంపవర్ కమ్యూనిటీ సైబర్ క్రైమ్ థ్రెట్‌లను ఏదుర్కొనేందుకుగాను నగర సైబర్ క్రైమ్ జాయింట్ సి.పి. తరపున ప్రతి నెల మొదటి బుధవారం రోజున "సైబర్ జాగరుక్త దివస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సైబర్ క్రైమ్ డి.సి.పి. కె.శివకల్పవల్లీ తెలిపారు. ఈ సందర్భంగా సైఫాబాద్‌లోని పిట్ జీ కాలేజీలో సైబర్ క్రైమ్స్ ఆవేర్‌నెస్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో సైబర్ క్రైమ్ పోలీసులు ప్రధానంగా సోషల్ నేట్‌వర్క్ సెక్యూరిటీ,ఏలక్ట్రానిక్ పేమెంట్ సెక్యూరిటీ,ఐడెంటిఫికేషన్ ఆఫ్ ఇన్విస్టమెం స్కామ్స్,లా ఏన్‌ఫోర్స్‌మెంట్ పర్‌పెక్టివ్స్ లగురించి విద్యార్థుల తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్స్ డి.సి.పి. కె.శిల్పవల్లి, ఏ.సి.పి. శివ మారుతి,ఎస్.ఐ. టి. వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.